విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో మండల రిపోర్టర్లు, జిల్లా బ్యూరోలు, జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు గా పనిచేయుటకు ఉత్సాహవంతులైన రిపోర్టర్లు కావలెను

వివరాలకు సంప్రదించండి
8185853985

నేటి ప్రజావాణి
ప్రతి క్షణం ప్రజాహితం
తెలుగు దినపత్రిక



నీకోసం జీవిస్తే
నీలోనే జీవిస్తావు
అదే జనం కోసం జీవిస్తే
జన హృదయాల్లో
నిలిచిపోతావ్
డాక్టర్ బిఆర్ అంబేద్కర్

హైదరాబాద్ | సంపుటి : 2 | సంచిక : 185 | పేజీలు : 4 | ఎడిటర్ : కొమ్ము కార్తీక్ | బుధవారం,జూలై16,2025 | వెల : 4/-

# శ్రీశైలం గేట్లు మూసివేత



- ఈ నెల 8న శ్రీశైలం ప్రాజెక్టు గేట్లను తెరిచి దిగువకు నీరు విడుదల చేసిన సీఎం చంద్రబాబు
- సుంకేసుల, జూరాల నుంచి శ్రీశైలంకు తగ్గిన వరద ప్రవాహం
- శ్రీశైలం వద్ద ప్రస్తుత నీటిమట్టం 882.50

ఎగువ ప్రాంతంలో కురిసిన భారీ వర్షాలకు శ్రీశైలం జలాశయానికి గత పది రోజులుగా కొనసాగిన వరద ప్రవాహం ప్రస్తుతం తగ్గుముఖం పట్టింది. వరద ప్రవాహం తగ్గడంతో ప్రాజెక్టు అన్ని గేట్లను అధికారులు మూసివేశారు. ప్రస్తుతం జూరాల, సుంకేసుల నుండి శ్రీశైలం జలాశయానికి 65,985 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతోంది.శ్రీశైలం కుడి, ఎడమగట్టు జలవిద్యుత్ కేంద్రాలలో విద్యుత్ ఉత్పత్తి చేస్తూ 68,753 క్యూసెక్కుల నీటిని నాగార్జునసాగర్‌కు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం పూర్తి స్థాయి నీటి మట్టం 885 అడుగులు కాగా, ప్రస్తుత నీటిమట్టం 882.50 అడుగులుగా నమోదైంది.గత వారం సుంకేసుల, జూరాల నుంచి నిత్యం లక్షకు పైగా క్యూసెక్కుల వరద రావడంతో శ్రీశైలం జలాశయం నిండుకుండలా మారింది. ఈ నేపథ్యంలో, ఈ నెల 8న ఏపీ సీఎం చంద్రబాబు, మంత్రి నిమ్మల రామానాయుడు ఆధ్వర్యంలో డ్యామ్ అధికారులు గేట్లను తెరిచిన విషయం విదితమే.

## జీనోమ్ వ్యాలీలోని పరిశ్రమలు తెలంగాణకు
# గుర్తింపు తెచ్చాయి

- దేశంలోని వ్యాక్సిన్లలో 33 శాతం జీనోమ్ వ్యాలీ నుంచే ఉత్పత్తి చేస్తున్నామని వెల్లడి
- ఇక్కడి వ్యాక్సిన్లను ప్రపంచ దేశాలకు సరఫరా చేశామన్న రేవంత్ రెడ్డి
- కరోనా సమయంలో ఇక్కడి నుంచే వ్యాక్సిన్లను తయారు చేశాం
- జీనోమ్ వ్యాలీలో ఐకోర్ కొత్త యూనిట్.. భూమిపూజ చేసిన సీఎం



# జగన్‌ను కలిసిన కరేడు గ్రామ రైతులు



నెల్లూరు జిల్లా ఉలవపాడు మండలం కరేడు గ్రామంలో తమ సారవంతమైన భూములను ఇండోసోల్ ప్రైవేట్ లిమిటెడ్‌కు కేటాయించడాన్ని నిరసిస్తూ ఆందోళన చేస్తున్న రైతులు మంగళవారం నాడు మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్‌ను కలిశారు. సస్యశ్యామలంగా, సుభిక్షంగా ఉండే తమ సంట భూములను సోలార్ పరిశ్రమకు ఇవ్వకుండా నిలుపుదల చేయాలని కోరుతూ జగన్‌కు వినతిపత్రం అందజేశారు.రైతుల సమస్యలను సావధానంగా విన్న జగన్, అన్నదాతలకు వైసీపీ ఎప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. వారి తరపున ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి, భూముల పరిరక్షణకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. జగన్ ఇచ్చిన హామీతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. కరేడు గ్రామ రైతులు గత కొంతకాలంగా తమ భూములను ఇండోసోల్ పరిశ్రమకు కేటాయించడంపై నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవలే భూసేకరణ నోటిఫికేషన్ ఇవ్వడంతో వారు భగ్గుమన్నారు. అప్పటినుంచి వివిధ రూపాల్లో నిరసనలు తెలియజేస్తున్నారు.. ఈ క్రమంలోనే వారు జగన్ ను కలిశారు. జగన్ ను కలిసిన సమయంలో రైతుల వెంట కందుకూరు అసెంబ్లీ స్థానం వైసీపీ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్, ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు కూడా ఉన్నారు.

# నిర్బంధాల మధ్య పండుగలు నిర్వహించవద్దు



- ఉజ్జయిని మహంకాళి ఆలయం వద్ద సమస్యలను తలసాని దృష్టికి తీసుకొచ్చిన భక్తులు

హైదరాబాద్,జూలై15,() నిర్బంధాల మధ్య పండుగలను జరపడం సరికాదని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. బోనాల సందర్భంగా ఉజ్జయిని మహంకాళి ఆలయం వద్ద తాము ఎదుర్కొన్న సమస్యలను పలువురు ఆయన దృష్టికి తీసుకొచ్చారు. ఈ క్రమంలో ఆయన మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నిర్బంధాల మధ్య పండుగలు, జాతరలను నిర్వహించడం వల్ల భక్తులు ఇబ్బంది పడతారని చెప్పారు. 2014 నుంచి భక్తులు ఇబ్బంది పడకుండా, అసౌకర్యాలకు గురికాకుండా బోనాలను సంతోషంగా జరుపుకునే విధంగా తాము అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు.

## తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం
# అన్యాయం చేయదు

- తెలుగు రాష్ట్రాల సీఎంల సమావేశంలో రేవంత్ రెడ్డి తెలంగాణ వాదన గట్టిగా వినిపించాలి: బండి సంజయ్
- కేంద్ర ప్రభుత్వానికి రెండు రాష్ట్రాలు సమానమేనని వ్యాఖ్య
- ముస్లింలను కలిపి బీసీలకు అన్యాయం చేసే కుట్ర జరుగుతోందని ఆరోపణ



## బనకచర్ల అజెండాపై
# తెలంగాణ అభ్యంతరం

- నేడు ఏపీ, తెలంగాణ ముఖ్యమంత్రుల సమావేశం..

- పెండింగ్ ప్రాజెక్టులు సహా వివిధ అంశాలను అజెండాగా పంపిన తెలంగాణ
- బనకచర్లకు ఎలాంటి అనుమతులు లేవన్న తెలంగాణ ప్రభుత్వం
- కేంద్ర జలశక్తి మంత్రి పాటిల్‌తో బుధవారం భేటీ కానున్న ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు
- గోదావరి వరద జలాలను సద్వినియోగం చేసుకునేందుకు బనకచర్ల ప్రాజెక్టును ప్రతిపాదించిన ఏపీ
- దానివల్ల తమ రాష్ట్రం నష్టపోతుందని తెలంగాణ వాదన





హైదరాబాద్,జూలై15,(ం) గోదావరి-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టుపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ రేపు ఢిల్లీలో భేటీ కానున్నారు. ఈ సమావేశం జలశక్తి మంత్రిత్వ శాఖ కార్యాలయం శ్రమశక్తి భవన్‌లో మధ్యాహ్నం 2:30 గంటలకు జరగనుంది. ఈ సందర్భంగా బనకచర్ల ప్రాజెక్టుతో సంబంధం ఉన్న అంశాలతో పాటు ఇతర ఎజెండా పాయింట్లను సమర్పించాలని జలశక్తి శాఖ రెండు రాష్ట్రాల సీఎంల కార్యాలయాలను, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులను కోరింది. నిజానికి ఈ సమావేశం ఈ నెల 11న జరగాల్సి ఉండగా, సీఎంల అభ్యర్థన మేరకు 16వ తేదీకి వాయిదా పడింది. ఇరు రాష్ట్ర ముఖ్యమంత్రులు ఈ తేదీని ఖరారు చేశారు.

## మహిళలకు
# భద్రత, న్యాయం కావాలి

## లెక్చరర్ వేధింపులు భరించలేక విద్యార్థిని ఆత్మహత్య...

- ఒడిశాలో బీఈడీ విద్యార్థినికి లెక్చరర్ నుంచి లైంగిక వేధింపులు
- నిప్పంటించుకుని ఆత్మహత్య చేసుకున్న బాధితురాలు
- ఇది బీజేపీ చేసిన వ్యవస్థీకృత హత్య అన్న రాహుల్ గాంధీ
- కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ



జూలై15,( ఒడిశా బాలేశ్వర్ లోని ఫకీర్ మోహన్ కాలేజీలో బీఈడీ రెండో సంవత్సరం చదువుతున్న విద్యార్థిని లెక్చరర్ వేధింపులు భరించలేక కాలేజీ ప్రాంగణంలో నిప్పంటించుకున్న సంగతి తెలిసిందే. మూడు రోజుల పాటు మృత్యువుతో పోరాడిన ఆమె ప్రాణాలు విడిచింది. ఈ ఘటనపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పందిస్తూ... ఇది ఆత్మహత్య కాదని, బీజేపీ చేసిన వ్యవస్థీకృత హత్య అని అన్నారు. బాధితురాలిని రక్షించడంలో ఒడిశాలోని బీజేపీ ప్రభుత్వం విఫలమయిందని విమర్శించారు. న్యాయం కోసం, లైంగిక వేధింపులకు వ్యతిరేకంగా బాధిత విద్యార్థిని ధైర్యంగా పోరాడిందని రాహుల్ అన్నారు. ఆమెకు న్యాయం చేయడానికి బదులు... అవమానించి, బెదిరించి, హింసించారని మండిపడ్డారు. నిందితుడిని కాపాడేందుకు బీజేపీ వ్యవస్థ ప్రయత్నిస్తోందని దుయ్యబట్టారు. ఒక అమాయకురాలైన విద్యార్థిని తనకు తానుగా నిప్పంటించుకునేలా చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో కుమార్తెలు ప్రాణాలు కోల్పోతున్నా... మీరు ఇంకా మౌనంగానే ఉన్నారా? అని ప్రశ్నించారు. దేశానికి మీ మౌనం అవసరం లేదని... తమ ప్రశ్నలకు సమాధానాలు కావాలని అన్నారు. మహిళలకు భద్రత, న్యాయం కావాలని చెప్పారు. ఘటన వివరాల్లోకి వెళితే... బాధిత విద్యార్థినిని లెక్చరర్ సమీర్ సాహు కొన్ని రోజులుగా లైంగికంగా వేధిస్తున్నాడు. తనకు లొంగకపోతే భవిష్యత్తును నాశనం చేస్తానని బెదిరించసాగాడు. ఆయన వేధింపులు భరించలేని బాధితురాలు గత నెల 30న కాలేజీ యాజమాన్యానికి ఫిర్యాదు చేసింది.

# యోమెన్ లో ఉరి శిక్ష పడ్డ కేరళ నర్స్ నిమిష ప్రియా




**- ఉరి వాయిదా వేసిన యోమెన్ గవర్నమెంట్.**

హైదరాబాద్ ( సన్నీ ఎడ్వర్డ్) జూలై 15 యెమెన్ దేశంలో ఉరి శిక్ష బడ్డ కేరళ నర్స్ నిమిష ప్రియ ఉరిని యెమెన్ దేశ ప్రభుత్వం వాయిదా వేసింది.హత్యకు గురైన తలాల్ అబ్దుల్ మహదీ కుటుంబం.. గిరిజన నాయకులతో చర్చించిన తర్వాత ఈ నిర్ణయం తీసుకున్నారు.సున్నీ నాయకుడు కాంతాపురం ఎ. పీ .అబూబకర్ ముస్లియార్ చివరి నిమిషంలో జోక్యం చేసుకోవడంతో నిమిష ప్రియను విడుదల చేయడానికి అనధికారిక చర్చలు ప్రారంభమయ్యాయి.

# సీనియర్ పాత్రికేయుడికి వెలిచాల రాజేందర్ రావు పరామర్శ



కరీంనగర్, జూలై 15 కరీంనగర్ లోని శ్రీరామ్ కాలనీ లోని రోడ్ నెంబర్ 7లో ఆంధ్రజ్యోతి సీనియర్ పాత్రికేయుడు గజవాడ ఆంజనేయులును మంగళవారం సాయంత్రం కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జ్ వెలిచాల రాజేందర్ రావు పరామర్శించారు.గత కొద్ది రోజుల క్రితం ఆంజనేయులుకు కాలు ఫ్రాక్చర్ అయింది. చికిత్స తీసుకొని ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న ఆంజనేయులును రాజేందర్ రావు వెళ్ళి పరామర్శించారు.ప్రమాదానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు.రాజేందర్ రావు వెంట కాంగ్రెస్ నాయకులు ఆకుల నరసన్న ఉన్నారు.

# సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చందు నాయక్ పై కాల్పులు జరిపి హతమార్చిన నిందితులను కఠినంగా శిక్షించాలి.

**- సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్**



కరీంనగర్, జూలై 15భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చందు నాయక్ పై మంగళవారం ఉదయం మలక్ పేటలోని శాలివాహన పార్కులో కళ్ళల్లో కారంపొడి చల్లి కాల్పులు జరిపి హతమార్చిన దుండగులను కఠినంగా శిక్షించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. పేద,బడుగు,బలహీన వర్గాలకు అండగా నిలవాలని సంకల్పంతో చందు నాయక్ విద్యార్థి దశలోనే కమ్యూనిస్టు పార్టీలో చేరారని, హైదారాబాద్ నగరంలోని దిల్ సుక్ నగర్, చైతన్యపురి ప్రాంతంలో నివాసం ఉంటూ పేదల కోసం గూడు లేని వారికోసం గుడిసెలు వేయించి, భూ పోరాటాలు నిర్వహించిన నాయకుడు చందు నాయక్ అని, భారత కమ్యూనిస్టు పార్టీలో క్షేత్ర స్థాయి నుండి రాష్ట్ర స్థాయికి నాయకునిగా అంచలంచలుగా చందు నాయక్ ఎదిగారని,నమ్మిన సిద్ధాంతం కోసం పార్టీ నిర్వహించే అన్ని కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనేవాడని అలాంటి నాయకుడిని దుర్మార్గులు కాల్పులు జరపడంతో అక్కడికక్కడే మరణించడం దారుణమని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి దుండగులను వెతికి పట్టుకొని కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని కోరారు .చందు నాయక్ మరణం పార్టీకి వారి కుటుంబానికి తీరని లోటని వారి మృతి పట్ల సిపిఐ కరీంనగర్ జిల్లా సమితి పక్షాన తీవ్ర సంతాపాన్ని తెలియజేస్తున్నట్లు పంజాల శ్రీనివాస్ తెలిపారు.

# ఎలమంచిలి నియోజకవర్గ సమన్వయకర్త కర్ణం ధర్మ శ్రీ అభినందించిన నాయకులు



నేటి ప్రజావాణి అనకాపల్లి జిల్లా జూన్ 15. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి గారి ఆదేశాలు మేరకు, నూతనంగా నియమితులైన యలమంచిలి నియోజకవర్గం సమన్వయకర్త మాజీ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ గౌ.శ్రీ.కరణం ధర్మశ్రీ గారిని బొడ్డేడ ప్రసాద్ గారి సారధ్యంలో వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి సాలువాతో సత్కరించిన మునగపాక మండలం ప్రజా ప్రతినిధులు నాయకులు కలవడం జరిగింది.

# సీపీఎం తెలంగాణ రాష్ట్ర కమిటిలోకి ఖమ్మం కార్మిక నేతలకు దక్కిన చోటు.!

ఖమ్మం,జిల్లా బ్యూరో, జూలై15,నేటి ప్రజావాణి న్యూస్:సీపీఎం తెలంగాణ రాష్ట్ర కమిటీలోకి ఖమ్మం నగరానికి చెందిన సీఐటీయూ నేత యనమదల విక్రమ్ ను తీసుకోవటం జరిగిందని సీపీఎం ఖమ్మంజిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వర రావు ఒక ప్రకటనలో మీడియాకు తెలిపారు.జూలై 12,13 తేదీలలో హైదరాబాద్ లో జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశాలలో ఈ నిర్ణయం తీసుకున్నమన్నారు. ఖమ్మం నగరం నుండి రాష్ట్ర కమిటీకి ప్రాతినిధ్యం వహిస్తూ రాష్ట్ర కమిటీ సభ్యుడిగా ఉన్న ఎర్రా శ్రీకాంత్ మరణించటం వలన ఒక స్థానం ఖాళీ అయిందని... ఆ స్థానంలో ఇప్పటి వరకు రాష్ట్ర కమిటీకి ఆహ్వానితుడిగా ఉన్న పార్టీ సీనియర్ నాయకుడు కళ్యాణం వెంకటేశ్వరరావును తీసుకోవటం జరిగిందని... ఆయిన స్థానం లో వై విక్రమ్ రాష్ట్ర కమిటీకి ఆహ్వానితుడిగా ఎన్నికైనట్లు తెలిపారు.1997 - 2001 వరుకు ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘానికి ఖమ్మం టౌన్ ఉపాధ్యక్షుడు పనిచేశారు. అనంతరం 2002 నుంచి 2005 అక్టోబర్ వరుకు డివై ఎఫ్ఐ లో ఖమ్మం టౌన్ అధ్యక్షుడు గా మరియు ప్రధాన కార్యదర్శి గా పనిచేశారు.2005 నవంబర్ లో సీపీఎం



పార్టీ టూ టౌన్ కార్యదర్శి గా ఎన్నికయ్యారు.జిల్లా విద్యార్థి,యువజన సంఘాలలో పనిచేసి జిల్లా, రాష్ట్ర స్థాయిలో చురుకైన పాత్ర వహించాడని తెలిపారు. చరిత్రాత్మకమైన విద్యుత్ పోరాటంలో మిలిటెంట్ గా పోరాడిన చరిత్ర విక్రమ్ కు ఉందన్నారు. ప్రజా పోరాటాలు సందర్భంగా గత ప్రభుత్వాలు ఆయనపై అక్రమ అనేక కేసులు పెట్టాయన్నారు. పార్టీ ఖమ్మం 2 టౌన్ కార్యదర్శిగా డివిజన్, జిల్లా కమిటి సభ్యుడిగా దీర్ఘకాలంగా



పనిచేస్తున్నారు అని తెలిపారు ప్రస్తుతం ఖమ్మం డివిజన్ కార్యదర్శి గా, జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడిగా సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ గా ట్రాన్స్‌పోర్ట్ కార్మిక రగానికి జిల్లా అధ్యక్షుడు గా పనిచేస్తున్నారు అని తెలిపారు. వై విక్రమ్ రాష్ట్ర కమిటీకి ఎన్నిక కావటం పట్ల పలువురు పార్టీ నాయకులు , ప్రజా సంఘాల నాయకులు ఆయనను కలిసి అభినందించారు.

# మహిళ నాయకుల ఆధ్వర్యంలో రజనికి ఘన సన్మానం

**- బిసి రిజర్వేషన్ బిల్లును మంత్రి వర్గం అమోదించడం హర్షించదగ్గ విషయం జిల్లా అధ్యక్షురాలు తురాయి రజిని**

వరంగల్ నేటి ప్రజావాణి వరంగల్ జిల్లా కేంద్రంలో మహిళ కాంగ్రెస్ నాయకులు ధనలక్ష్మి ఆధ్వర్యంలో మహిళ నాయకులు అందరూ పాల్గొని ఇటీవల బిసి రిజర్వేషన్ ని మంత్రివర్గం అమోదించడంతో తెలంగాణ బిసి ప్రజా సంఘం జిల్లా అధ్యక్షురాలుగా ఎన్నికవడంతో తురాయి రజినికి ఘనంగా సన్మానం చేసారు. ఈ సందర్భంగా రజిని మాట్లాడుతూ తెలంగాణ బిసి ప్రజా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు నాయిని భరత్ సంఘం స్థాపించి అనేక పోరాటాలు చేయడం జరిగింది. నాడు పోరాటాల వల్ల బిసి రిజర్వేషన్ మంత్రివర్గం అమోదించడానికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మహేష్ కుమార్ గౌడ్, కొండ సురేఖ ప్రత్యేక చొరవతో ఆమోదం జరిగింది. బిసి రిజర్వేషన్ సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు. నేడు నాకు సన్మానం చేసిన



వారందరికీ ధన్యవాదములు ముక్యంగా నాయిని భరత్ నాయకత్వంలో పని చేయడం, జిల్లా అధ్యక్షురాలుగా ఎన్నికైన కొద్దిరోజుల్లోనే బీసీ రిజర్వేషన్ బిల్లును మంత్రివర్గం అమోదించడం చాలా గర్వకారణంగా ఉంది. నాయిని భరత్ నాయకత్వం నాకు ఎంతో స్ఫూర్తి తన నాయకత్వంలో పని చేయడానికి సంతోషంగా ఉందని ప్రత్యేకంగా నాయిని భరత్ కి కృతజ్ఞతలు తెలుపుతున్నాను. ఈ సన్మాన కార్యక్రమంలో శృతి పూర్ణ, నీరజ, సునీత, రమాదేవి, హరిత, లావణ్య, లత తదితరులు ఉన్నారు.

# మండలంలో సుడిగాలి పర్యటన చేసిన అశ్వరావుపేట ఎమ్మెల్యే జారి ఆదినారాయణ

**- మండల వ్యాప్తంగా కళ్యాణ లక్ష్మి చెక్కులను షాదీ ముబారక్ చెక్కులు ఎమ్మెల్యే జారే**

చంద్రగొండ నేటి ప్రజావాణి జులై 15: మంగళవారం రోజున అశ్వరావుపేట ఎమ్మెల్యే చంద్రుగొండ మండల వ్యాప్తంగా సుడిగాలి పర్యటన చేసి సీఎం ఎఫ్, ఆర్ కళ్యాణ లక్ష్మి , షాదీ ముబారక్, చెక్కులు లబ్ధిదారులకు మొదటగా మండల వ్యాప్తంగా వచ్చిన26 చెక్కులను అందజేశారు, మండలంలో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు కూడా చేసినారు, ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలోనే ఇందిరమ్మ ఇళ్లలో మన అశ్వరావుపేట నియోజకవర్గం ముందున్నదని అందులో భాగంగా మన చంద్రుగొండ మండలం ముందు ఉన్నది అంటే రాష్ట్రం మొత్తంలోనే చంద్రుగొండ మండలం ఇందిరమ్మ ఇళ్లలో ముందున్నదని అన్నారు, ఈ మధ్యనే ఢిల్లీలో సెమినార్లు పాల్గొనగా విద్య వైద్యం గురించి వివరించాను అని అన్నారు, సెమినార్లో అసెంబ్లీ మొత్తం మీద నేనొక్కడినే పాల్గొన్నానని విద్యా వైద్యానికి నేను ఏమేమి చేసినాను సెమినార్లో వివరించినాను అని అన్నారు, జిల్లాలో ఇందిరమ్మలలో మన చంద్రుగొండ మండలం మొదటి రాష్ట్రంలో రెండవది మండలం గా రావడానికి కారణం



ఇక్కడ ఉన్న ఉద్యోగులు ఎమ్మార్వో అయితే ఎండిఓ నేమి ఈక్కడున్నా మండల నాయకులు మరియు గ్రామ కార్యకర్తలు సహకారంతో మన నియోజకవర్గానికి ఎంతో పేరు తెచ్చిందని అన్నారు, నేను ఉద్యోగస్తులకు నాయకులకు కార్యకర్తలకు అభినందనలు తెలుపుతున్నాను అని అన్నారు అలాగే ఈరోజు మసీదుకి శంకుస్థాపన చేసినాను, రాబోవు రోజుల్లో షాదీ ఖానా కూడా నిధులు మంజూరు చేయిస్తానని అన్నారు, ఇన్ని కార్యక్రమాలు కూడా మన ముఖ్యమంత్రి రేవంతన్న ఆధ్వర్యంలో ఇందిరామరాజ్యంలో సకలంగా జరగడానికి కారణం ఇంకా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు కు నిధులు తీసుకొచ్చి మన ముఖ్యమంత్రి గారిచే తీసుకొచ్చి మన నియోజకవర్గాన్ని అభివృద్ధి పరచాలని నేను



అనుకుంటున్నాను అని అన్నారు, ఈ కార్యక్రమంలో మండల అధికారులు తహసీల్దార్ బి.సంధ్యారాణి ,ఎంపీడీవో బయ్యార్ అశోక్, మండల నాయకులు అంకిరెడ్డి కృష్ణారెడ్డి, నల్లమోతు రమణ, మాలోత్ భోజనాయక్, తుమ్మలపల్లి సురేష్, అశ్వరావుపేట సేవాదళ్ ప్రధాన కార్యదర్శి పజిల్ పక్షి , దిశా కమిటీ చైర్మన్ బోర్రసురేష్, సంకాశంకర్ ,కాంట్రాక్టర్ ఏడుకొండలు, సారేపల్లి శేఖర్, కేసర కిరణ్ రెడ్డి, ఎండి షబ్బీర్ , ఎస్ కే ఇమ్రాన్, ఎస్.కె వసీం, బుంగ శ్రీను, ఇస్లావత్ రుక్మిణి, బడుగు కృష్ణవేణి, మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# పశువులకు గొంతు వ్యాధి నివారణ టీకాలు...



నేటి ప్రజావాణి ములుగు జిల్లా బ్యూరో, జూలై 15: మంగపేట మండలం తిమ్మంపేట పశు వైద్యశాల పరిధిలోని నర్సాయి గూడెంలో గ్రామంలోని ఆవులు, గేదలకు గొంతు వ్యాధి నివారణ టీకాలను పశు వైద్యాధి కారిణి సిహెచ్ రజిత వేశా రు.అదే విదంగా ఇ ప్పటి



వరకు తిమ్మం పేట,చెరుపల్లి,బు చ్చంపేట,నర్సాయి గూడెం,గ్రామలలో ఉన్న ఇ ప్పటి వరకు 869 పశువులకు గొం తు వాపు నివారణ టీకాలు వేయడం జరిగిందని తెలిపా రు.ఈ కార్యక్రమంలో పశుల యజమాను లు జివాజీ ముసల య్య,కల్తీ సమ్మయ్య, కల్తీ సత్యం,బంగారి సమ్మయ్య,సామ మల్లారెడ్డి,ప్రైవేట్ వ్యాక్సినేటర్ శ్రీను, ఉన్నారు.

# జాతీయ మానవ హక్కుల కమిటీ కొత్తపల్లి మండల కమిటీ ప్రధాన కార్యదర్శిగా విక్టర్ పాల్ నియామకం




కరీంనగర్ ,జూలై 15 జాతీయ మానవ హక్కుల కమిటీ జాతీయ చైర్మన్ డాక్టర్ మహమ్మద్ యాసిన్ తెలంగాణ రాష్ట్ర చైర్మన్ బద్దిపడగ శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు కరీంనగర్ జిల్లా చైర్మన్ తలకొక్కుల సదానందం ఆధ్వర్యంలో కొత్తపల్లి మండల ప్రధాన కార్యదర్శిగా విక్టర్ పాల్ ను నియమించడం జరిగింది. సంస్థ విధివిధానాలను లోబడి ప్రజా సమస్య మీద దృష్టి సారిస్తా అని విక్టర్ పాల్ తెలిపారు.ఈ కార్యక్రమంలో కొత్తపల్లి మండల చైర్మన్ తాళ్ళపల్లి రేణుక, శంకరాపట్నం ఛైర్మన్ శారద,జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల శశిధర్ రెడ్డి, జాయింట్ సెక్రటరీలు ఇందూరి రమేష్.బట్టు సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# కరణం ధర్మ శ్రీని సన్మానించిన జిల్లా మాత్స్యకార నాయకులు అనకాపల్లి వైఎస్ఆర్ జిల్లా అధ్యక్షులు చోడిపెల్లి అప్పారావు



ఎలమంచిలి నేటి ప్రజావాణి ఎలమంచిలి నియోజకవర్గ సమన్వయకర్తగా నూతనంగా నియమితులైన, కరణం ధర్మశ్రీని గాజువాకలో గల వారి నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో సత్కరించి, హృదయ పూర్వక అభినందనలు తెలియజేయజేసిన జిల్లా మత్స్యకార నాయకులు, వైయస్సార్ పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు చోడిపల్లి అప్పారావు. ఈ సందర్భంగా పూడిమడక మత్స్యకార్ల ప్రధాన సమస్యలు స్ ఈ జెడ్ ప్రరిశ్రమాల్లో మత్స్యకార యువకులు కు ఉద్యోగ అవకాశాలు కలిపించుటకు, ఏపిఐఐసి బ్రాండ్ ఎక్స్ పైపు లైన్ పెండింగ్ ప్యాకేజిలు మంజూరు కు కృషి చెయ్యాలని విజ్ఞప్తి చేయడం జరిగింది.

# అనుమానస్పదంగా వివాహిత మృతి



యలమంచిలి నేటి ప్రజావాణి యలమంచిలి మండలంలోని కలవపల్లి గ్రామ వాస్తవ్యులు సలాది నూకరత్న (48) జూలై 14 రాత్రి 9 గంటలకు ఆమె చిన్న కుమార్తె రూపాన్ని సుమారు నాలుగు సంవత్సరాల క్రితం ఎలమంచిలి టౌన్ పాతవీధికి చెందిన గుంటుకు రాజుకు ఇచ్చి వివాహం చేసారు. తల్లిదండ్రులు తెలిపిన వివరాల ప్రకారం తనకు ఇద్దరు పిల్లలు. కానీ తన కూతురు రూపకి పెళ్లి ఇష్టం లేదని అప్పుడప్పుడు బాధపడుతూ ఉండేదనీ, తన అత్త భర్త ఆడపడుచు అందరూ తనని సక్రమంగా చూసుకుంటున్నారని చెప్పేది, కానీ తనకి పెళ్లి ఇష్టం లేకపోవడం వల్ల అప్పుడప్పుడు బాధపడుతూ ఉండేదనీ . సాయంత్రం ఐదు, ఆరు గంటల మధ్యలో తన అల్లుడు తన కూతురు ఉరీ వేసుకొని చనిపోయిందని చెప్పగా తన బంధువులతో ఎలమంచిలి వెళ్లగా తన కూతురు చనిపోయివుందనీ అన్నారు. తన కూతురు మరణం పైన ఎటువంటి అనుమానం లేదని తన భర్త సీఎంఅత్త ఆడపడుచు తననీ సక్రమంగా చూసుకున్నారని తెలిపారు. దానిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# వాహనానికి పదే పదే రిపేర్లు....

**- ఝార౦ండ్ లో ఘటన.. 2024లో రూ.32 లక్షలతో టాటా సఫారీ వాహనం కొనుగోలు చేసిన వ్యక్తి**


**- వాహనంలో నిరంతరం సమస్యలు... 9 నెలలు సర్వీస్ సెంటర్ లోనే వాహనం! విసిగిపోయిన కస్టమర్**

ఝార ండ్ లో, టాటా సఫారి కారు కొనుగోలు చేసిన ఓ కస్టమర్, పదే పదే సాంకేతిక సమస్యలు ఎదురవడంతో విసిగిపోయి ఆత్మహత్యాయత్నం చేశాడు. జంషెడ్‌పూర్‌లోని ఎఎస్ఎల్ మోటార్స్ షోరూమ్ వద్ద తన వాహనానికి నిప్పంటించి, తాను కూడా నిప్పంటించుకోబోయాడు. మంగళవారం నాడు ఈ ఘటన జరిగింది. సుమిత్ అనే కస్టమర్ జనవరి 2024లో సుమారు రూ. 32 లక్షలకు టాటా సఫారి ఎస్‌యూవీని కొనుగోలు చేశాడు. వాహనంలో నిరంతరం సమస్యలు తలెత్తడంతో, ఎస్‌యూవీని 8-9 సార్లు సర్వీస్ సెంటర్‌కు పంపినట్లు సుమిత్ తెలిపాడు. సమస్యలు పరిష్కరించకపోగా, దాదాపు తొమ్మిది నెలలు సర్వీస్ సెంటర్‌లో ఉన్నప్పుడు వాహనం వరదలకు గురై, తుప్పు పట్టి మరింత దెబ్బతిందని ఆరోపించాడు. కారు వైరింగ్‌ను సిబ్బంది మార్చారని, సమస్యలు పరిష్కరించకుండానే వాహనాన్ని తిరిగి తీసుకెళ్లాలని ఒత్తిడి చేశారని కూడా అతను ఆరోపించాడు. స్థానిక పోలీసులు జోక్యం చేసుకుని అతన్ని అడ్డుకున్నారు. ఆత్మహత్యాయత్నం శిక్షార్హమైన నేరం అని వారు అతడికి సర్దిచెప్పారు.

# రాజకీయాల్లో ఓర్పు సహనం ఉండాలి...

**- జనసేన ఇంచార్జ్ పి వి ఎస్ ఎన్ రాజు.**

నేటి ప్రజావాణి అనకాపల్లి జిల్లా జూన్ 15 గోవా గవర్నర్ గా నియమితులైన అశోక్ గజపతి రాజు గారికి ధన్యవాదాలు తెలియజేశా రు. వారికి ప్రత్యేకంగా రాజకీయాల్లో దమ్ము, ధైర్యం, బుద్ధి బలం, ఆత్మ విశ్వాసం, విషయం పరిజ్ఞానం ,తెగింపు ఉండాలి. రాజకీయాల్లో నీతి, నిజాయితీ ఉండాలి రాజకీయాల్లో తెలివితో కూడిన సమర్ధత ఉ ండాలి.రాజకీయాల్లో కష్టపడకుండా రాత్రికి రాత్రే అద్భుతాలు జరిగిపోవాలని అనుకోకూడదు.రాజకీయాల్లో ఆర్థికంగా మానసికంగా అన్నీ విధాలగా సర్వస్వం కోల్పోవలిసి ఉంటుంది.రాజకీయాల్లో మంచి పేరు రావాలన్నా, ప్రజల మనస్సులను గెలవాలన్న, వారి కోసం నిస్వార్ధంగా పని చెయ్యాలి, ముఖ్యంగా వారి కోసం కాలాన్ని వెచ్చించాలి. బాగా కష్టపడినా విజయం దక్కకపోవచ్చు కానీ మళ్ళీ మళ్ళీ అలా ప్రయత్నిస్తూనే ఉండాలి.కేవలం డబ్బులతోనే రాజకీయం చేసి గెలిచిన వాళ్ళు గెలిచినా త్వరగా మళ్ళీ ఫెయిల్ అవ్వుతారు, ఒకవేళ పదవుల్లో ఉన్నా కానీ ప్రజల హృదయంలో చోటు ఉండదు.రాజకీయాల్లో మంచి పేరు కావాలా, నువ్వు ఏదైనా సాధించాలని అనుకుంటున్నావా, ప్రజలకు సేవ చెయ్యాలని అనుకుంటున్నావా.. అయితే కష్టపడు, అవమానాలు, బాధలు పడు..విమర్శలను భరించు,నిందలను తట్టుకో..ముక్కు మొహం తెలియని వారితో మాటలు పడాలి , నష్టాలు, కన్నీళ్లు భరించు.. పోరాడు.. ప్రజల్లో ఉ ండు..వ్యక్తిగత జీవితాన్ని కోల్పోవడానికి సిద్ధపడి ఉ ండాలి.భయపడో లేదా నువ్వు అనుకున్నది నీకు సకాలంతో అందలేదని మధ్యలోనే లేక మొదట్లోనో పిరికివాడిలాగా ఆగిపోతే నువ్వు రాజకీయాలకు పనికిరావు..నువ్వు నాయకుడివా, పార్టీ కార్యకర్తవా, అభిమానివా, సానుభూతిపరుడువా, లేక ఓటరువా అనేది, ఎలా ఉ ండాలనేది నువ్వే నిర్ణయించుకో.. దానికి తగినట్లుగా నువ్వు ప్రవర్తించాలి.నీలో సమర్ధత ఉంటే, ప్రజలకు మంచి చెయ్యాలనే తపన ఉంటే, పోరాడే సత్తా, ఉంటే ఏదో ఒక రోజు విజయం నీది అవుతుంది.రాజకీయాల్లో గెలుపు వస్తేనే , పదవి వస్తేనే విజయం సాధించినట్లు కాదు.. రాజకీయాల్లో ఉన్నన్నాళ్ళు ఎంత నిబద్దతతో ప్రజలకోసం పనిచేశాం అన్నదే ముఖ్యం.అంతిమంగా మనం ఉన్నప్పుడు, మనం ఈ లోకం విడిచిన తరువాత కీర్తి మంతుడు అనిపించుకోవాలంటే దానికి ఏకైక మార్గం ప్రజలకోసం నిజాయితీతో కూడిన రాజకీయ ప్రయాణం ఒక్కటే మార్గం.రాజకీయాలు అందరూ చెయ్యాలని అనుకోఅక్కరలేదు.మనకి స్వంతంగా అనిపిస్తేనే ఈ కష్ట తరమయిన మార్గంలో రావాలి. వచ్చిన తరువాత సమయాన్ని , ఆర్థిక వనరులను కోల్పోయామని బాధపడితే ఆ బాధకు అర్థం ఉండదని చోడవరం జనసేన ఇంచార్జ్ పి వి ఎస్ ఎన్ రాజు అన్నారు.




# జన్మదినం సందర్బంగా పేదలకు అల్పాహార వితరణ చేసిన చౌడమల్ల వినయ్ వర్ధన్









కరీంనగర్, జూలై 15 లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్, భగత్ నగర్ కార్యదర్శి లయన్ చౌడమల్ల వీరస్వామి ,పూజిత దంపతుల కుమారుడు చౌడమల్ల వినయ్ వర్ధన్ 19వ పుట్టినరోజు సందర్భంగా వారి సహకారంతో ప్రభుత్వ సివిల్ హాస్పిటల్ లో దాదాపు 150 మంది పేదలకు అల్పాహార వితరణ పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో వినయ్ వర్ధన్ తల్లిదండ్రులు లయన్ చౌడమల్ల వీరస్వామి పూజిత దంపతులు, భగత్ నగర్ అధ్యక్షులు శ్రీగిరి శ్రీనివాస్ , కోశాధికారి మామిడాల రమణ, ఉపాధ్యక్షులు మిట్టపెల్లి జయానంద్, జోనల్ చైర్ పర్సన్ సిరిపురం ప్రసాద్, మీల్స్ అండ్ వీల్స్ బాధ్యులు రవీందర్ రెడ్డి, లయన్ చింతల కిషన్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులను పరిశీలించిన కాంగ్రెస్ శ్రేణులు

**- ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలన్నదే ప్రజా ప్రభుత్వ లక్ష్యం- మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్**

మేడ్చల్ జిల్లా బోడుప్పల్ జులై 15, నేటి ప్రజావాణిబోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 12,వ డివిజన్లో మంగళవారం ఉదయం కాంగ్రెస్ నాయకులు పర్యటించినరు. ఈ సందర్భంగా వజ్రెష్ యాదవ్, మాట్లాడుతూ. సొంతిల్లు ఉండాలన్న లక్ష్యంతో ప్రతి బీదవాడి కి కలను ప్రజా ప్రభుత్వం నెరవేరుస్తుందని మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు.బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 12, వ డివిజన్లో మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జీ తోటకూర వజ్రేష్ యాదవ్,బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్,బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,మాజీ కార్పొరేటర్ పోగుల నర్సింహ్మారెడ్డి ,మాజీ కార్పొరేటర్లతో కలిసి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులను పరిశీలించారు. లబ్ధిదారులు త్వరగా ఇల్లు నిర్మించుకుంటే ప్రభుత్వం నుంచి చెక్కులను పంపిణీ చేయిస్తానని హామీ ఇచ్చారు.నియోజకవర్గంలో ఇల్లు లేని వారు ఉండకూడదనే లక్ష్యంతో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇల్లు ఉండేలా ప్రజా ప్రభుత్వం 5,లక్షలు మంజూరు చేస్తుందని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఇది నిరంతర ప్రక్రియని ఇంకా ఎవరైనా అర్హులు ఉంటే వారందరికీ ఇండ్లు మంజూరు చేయడానికి కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ



ప్రధాన కార్యదర్శి విశ్వం గుప్తా, మాజీ కార్పొరేటర్ బొమ్మక్ కళ్యాణ్ కుమార్,సీనియర్ నాయకులు దానగళ్ళ యాదగిరి,13,వ డివిజన్ ఇంచార్జీ జెన్న రాజు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ తుర్క కాశ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షుడు గా షేక్ బడే సాహెబ్

సత్తుపల్లి,ఆర్ సి , నేటి ప్రజావాణి న్యూస్ జులై 15.తెలంగాణ తుర్కా కాశ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షునిగా సత్తుపల్లి మండలం పాకల గూడెం గ్రామానికి చెందిన షేక్ బడే సాహెబ్ ను నియమించడం జరిగింది. సోమవారం హైదరాబాదులో జరిగిన సంఘం రాష్ట్ర కమిటీ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు షేక్ బడే సాబ్ చేతులమీదుగా నియామక పత్రం అందుకోవడం జరిగింది .ఈ సమావేశమునకు శాసనమండలి సభ్యులు అమీర్ అలీ ఖాన్ ముఖ్యఅతిథిగా



హాజరైనారు. సమావేశ అనంతరము రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ మొహమ్మద్ ఉబేదుల్లా కొత్వాల్ ను కలిసి తుర్క కాశల సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లగా సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నన్ను తుర్క కాశ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షునిగా నియమించినందుకు రాష్ట్ర కమిటీకి మా జిల్లా కమిటీ తరఫున సభ్యులు షరీఫ్, ర వీ ం , క రీ వ్ ు , బా ద ు షా , ప్ర త్యే క ధన్యవాదములు కృతజ్ఞతలు తెలిపారు...



# ఘనంగా నర్సింగ్ సూపరింటెండెంట్ గ్రేడ్ వన్ ఆర్.సరళ జన్మదిన వేడుకలు

కోరుట్ల,జూలై 15 కోరుట్ల ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ నర్సింగ్ సూపరింటెండెంట్ గ్రేడ్ వన్ ఆర్. సరళ జన్మదిన%శీ% సంధర్భంగా ఆసుపత్రిలోని పలువురు సిబ్బంది ఆమె చేత కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నర్సింగ్ సూపరింటెండెంట్ గ్రేడ్ టూలు లలిత మేరీ, బి.కరుణకుమారి, హెడ్ నర్సులు ప్రేమలత, కవిత, టీ.సరిత,స్టాఫ్ నర్సులు సురేంద్ర, ఎం. డి. నయీం,కె.ఉమ కవిత, బి. సుభాషిణి,కవిత,అరుణ్ కుమార్, మంజుల, జ్యోతీదేవితోపాటు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.







# ఫ్లాపులలోను పారితోషికాన్ని పరిగెత్తిస్తున్న శ్రీలీల

తెలుగు తెరపై శ్రీలీల రాకెట్ వేగంతో దూసుకొచ్చింది. పూజ హెగ్డే .. రష్మిక .. కీర్తి సురేశ్ జోరు ఇక్కడ కొనసాగుతూ ఉండగానే శ్రీ లీల ఎంట్రీ ఇచ్చింది. వరుస అవకాశాలతో దూసుపోయింది. ఒకానొక దశలో ఎక్కడ చూసినా ఆమె సినిమా షూటింగులే కనిపించాయి. ఆ స్థాయిలో ఈ మధ్య కాలంలో జోరు చూపించిన కథానాయికలు ఎవరూ లేరనే చెప్పాలి. స్టార్ హీరోల సరసన సందడి చేస్తున్న ఈ బ్యూటీ ఇప్పుడు ఓ కొత్త హీరో జోడీ కడుతోంది. ఆ సినిమా పేరే 'జూనియర్'. 'జూనియర్' .. యూత్ ను టచ్ చేస్తూ సాగే ఫ్యామిలీ డ్రామా. గాలి జనార్ధనరెడ్డి తనయుడు కిరీటీ హీరోగా నటిస్తున్న ఈ సినిమాలో, అతని జోడీగా శ్రీలీల ఆడిపాడనుంది. కీలకమైన పాత్రలో జెనీలియా కనిపించనుంది. రాధాకృష్ణా రెడ్డి దర్శకత్వం వహించిన ఈ సినిమాను, ఈ నెల 18వ తేదీన విడుదల చేయనున్నారు. అందుకు సంబంధించిన ప్రమోషన్స్ జోరుగా జరుగుతున్నాయి. ఈ సినిమా కోసం శ్రీలీల భారీ పారితోషికం తీసుకుందనేది ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది.శ్రీలీల ఖాతాలో భారీ హిట్లు ఉన్నాయి. వాటి సంఖ్య తక్కువే అయినా అవి చూపించిన ప్రభావం ఎక్కువ. కొంతకాలంగా శ్రీలీలకు పెద్ద హిట్లు లేవు. అలాగని చెప్పి ఆమె క్రేజ్ ఏమీ తగ్గలేదు. ప్రస్తుతం ఆమె చేతిలో తెలుగు .. తమిళ .. హిందీ సినిమాలు ఉన్నాయి. అలాంటి ఆమె ఒక కొత్త హీరో జోడీగా ఓకే చేయడమంటే రిస్క్ తో కూడిన వ్యవహారమే. కథా భారమంతా ఆమెనే మోయవలసి ఉంటుంది. అందువల్లనే భారీ మొత్తాన్నే పారితోషికంగా తీసుకుందనే టాక్ వినిపిస్తోంది. ఆమె అత్యధిక పారితోషికం అందుకున్న సినిమా ఇదేనని అంటున్నారు. మరి ఈ సినిమా శ్రీలీలకి పారితోషికం మాత్రమే మిగిలేలా చేస్తుందా? సక్సెస్ ను కూడా తీసుకొస్తుందా? అనేది చూడాలి.

# నిధి అగర్వాల్ తీరేంటో అర్థం కావడం లేదే

వెండితెరపై కథానాయికగా మెరవాలనే ఆశ చాలామందికి ఉంటుంది. అందువలన ఎక్కడెక్కడి నుంచో వచ్చి తమ అదృష్టాన్ని పరీక్షించుకునేవారి సంఖ్య ఎక్కువగా ఉంటుంది. ఇక తమ గ్లామర్ కంటూ ఒక గుర్తింపు దక్కినాక, ఒక హిట్ అంటూ పడిన తరువాత మరింత జోరు పెంచడానికి ప్రయత్నిస్తూ ఉంటారు. సాధ్యమైనంత త్వరగా స్టార్స్ సరసన సందడి చేయాలనీ .. సక్సెస్ లను అందుకోవాలని భావిస్తారు.కానీ నిధి అగర్వాల్ విషయానికే వస్తే, ఆమెలో అలాంటి ఆరాటమే కనిపించకపోవడం ఆశ్చర్యం. 2018లోనే నిధి అగర్వాల్ పరిచయమైంది. ఈ తొమ్మిదేళ్లలో తెలుగులో ఆమె చేసింది నాలుగు సినిమాలే. పోనీ మిగతా భాషలలో బిజీగా ఉండటం వలన అలా జరిగిందేమో అంటే, అలాంటిదేమీ లేదు. చక్కని కనుముక్కుతీరుతో కట్టిపడేసే ఈ సుందరి, టాలీవుడ్ ని ఏలేస్తుందని చాలామంది అనుకున్నారు. వాళ్ల అంచనాలతో తనకి సంబంధం లేదన్నట్టుగానే నిధి అగర్వాల్ ఉండిపోయింది. అవకాశాలు అందుకోవాలనే ఉత్సాహం .. ఉరుకులాట నిధి అగర్వాల్ కి ఎందుకు లేదనేది అర్థం కాదు. నిధి కంటే చాలా లేట్ గా వచ్చిన శ్రీలీల .. కృతి శెట్టి



కూడా, ఆమె కంటే ఎక్కువ సినిమాలే చేశారు. ఇక ఇప్పుడు భాగ్యశ్రీ బోర్సే గట్టిపోటీని ఇవ్వనుంది. ఈ నేపథ్యంలోనే నిధి చేసిన 'హరిహర వీరమల్లు' ఈ నెల 24వ తేదీన విడుదల కానుంది. ఆ తరువాత కొంత గ్యాప్ తో 'రాజా సాబ్' పలకరించనుంది. ఈ రెండూ కూడా మం

# విజయ్ సేతుపతి, నేను జీవితంలో మళ్లీ కలిసి పనిచేయకూడదని నిర్ణయించుకున్నాం



జాతీయ అవార్డు గ్రహీత, ప్రముఖ తమిళ దర్శకుడు పాండిరాజ్, విలక్షణ నటుడు విజయ్ సేతుపతి కలిసి పనిచేస్తున్నట్లు అధికారికంగా ప్రకటించారు. వారి కొత్త సినిమా 'తలైవన్ తలైవి' జూలై 25న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్రం ఒక ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతోంది, ఇందులో నిత్యా మీనన్ కథానాయికగా నటిస్తున్నారు. గతంలో, దర్శకుడు పాండిరాజ్, నటుడు విజయ్ సేతుపతి మధ్య కొన్ని అభిప్రాయ భేదాలు తలెత్తాయి. తాజాగా తలైవన్ తలైవి సినిమా ఈవెంట్ లో దర్శకుడు పాండిరాజ్ మాట్లాడారు. ఆ విభేదాల కారణంగా, జీవితంలో మళ్లీ ఇంకెప్పుడూ కలిసి పనిచేయకూడదని తామిద్దరం నిర్ణయించుకున్నామని పాండిరాజ్ వెల్లడించారు. అయితే, ఈ నిర్ణయం ఊహించని విధంగా మారిపోయిందని అన్నారు. ప్రముఖ దర్శకుడు మిష్కిన్ పుట్టినరోజు పార్టీలో తామిద్దరం మళ్లీ కలుసుకున్నామని తెలిపారు. ఈ సందర్భంగా, విజయ్ సేతుపతి స్వయంగా కలిసి, "మనం కలిసి ఒక సినిమా చేద్దాం" అని ప్రతిపాదించారని వెల్లడించారు. ఆ సమయంలో తామిద్దరి మధ్య నెలకొన్న దూరం తొలగిపోయి, కొత్త ప్రయాణానికి బీజం పడిందని వివరించారు. మిష్కిన్ పార్టీలో జరిగిన సంభాషణ తర్వాత, పాండిరాజ్ 'తలైవన్ తలైవి' సినిమా స్క్రిప్ట్‌ను సిద్ధం చేశారు. ఈ కథానాయకుడి పాత్రకు విజయ్ సేతుపతి అత్యంత సరైన ఎంపిక అని ఆయన బలంగా విశ్వసించారు. కథ పూర్తయిన తర్వాత, పాండిరాజ్ విజయ్ సేతుపతికి కేవలం 20 నిమిషాల పాటు కథను వివరించారట. కథను విన్న వెంటనే, సేతుపతి ఏ మాత్రం సంకోచం లేకుండా ఈ చిత్రంలో నటించడానికి అంగీకరించారు. 'తలైవన్ తలైవి' చిత్రంలో విజయ్ సేతుపతి, నిత్యా మీనన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి సంతోష్ నారాయణన్ సంగీతం అందిస్తున్నారు. ఆయన సంగీతం సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తుందని చిత్ర బృందం నమ్మకంగా ఉంది. సత్య జ్యోతి ఫిలిమ్స్ పతాకంపై ఈ సినిమా నిర్మితమైంది. ఇది కుటుంబ ప్రేక్షకులను ఆకట్టుకునే విధంగా రూపొందించబడింది. వేసవి సెలవుల అనంతరం జూలై 25న ఈ సినిమా విడుదల కానుండటంతో, విజయ్ సేతుపతి అభిమానులు, సాధారణ ప్రేక్షకులు సినిమా కోసం ఆతృతగా ఎదురు చూస్తున్నారు. ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద ఎలాంటి విజయాన్ని సాధిస్తుందో చూడాలి.

# అందుకే సముద్రఖని కనిపించడం లేదా?



సముద్రఖని .. తెలుగు తెరకి విలక్షణమైన విలనిజాన్ని పరిచయం చేసిన నటుడు. రచయిత .. దర్శకుడు కూడా. ఒక వైపున నటిస్తూనే ఆయన మిగతావి చక్కబెడుతూ ఉంటాడు. నటుడిగా తెలుగు .. తమిళ .. మలయాళ భాషల్లో ఆయన బిజీ. ఇక ఏ మాత్రం కాస్త ఎక్కువ గ్యాప్ దొరికినా ఆయన మెగాఫోన్ పట్టేస్తూ ఉంటాడు. అలాంటి ఆయనను తెలుగు ప్రేక్షకులు ఓన్ చేసుకుని చాలా కాలమే అయింది. ఒక వైపున పెద్ద సినిమాలలో ప్రకాశ్ రాజ్ .. ఓ మాదిరి బడ్జెట్ కలిగిన సినిమాలలో రావు రమేశ్ తమ విలనిజాన్ని పరుగెత్తిస్తూ ఉండగా, సముద్రఖని ఎంట్రీ ఇచ్చాడు. విలనిజం చూపించడానికి సముద్రఖని ప్రత్యేకమైన అలంకారాలేవీ సెట్ చేసుకోలేదు. సింపుల్ గా కనిపిస్తూ .. చురుకైన చూపులతోనే ఆయన తన విలనిజాన్ని పండిస్తూ వెళ్లాడు. తక్కువ డైలాగులను పదునుగా పలకడం ఆయన ప్రత్యేకత. అలాంటి ఒక వైవిధ్యంతో ఆయన ఆకట్టుకున్నాడు.అయితే తెలుగులోకి ఎంట్రీ ఇచ్చిన కొత్తలో చాలా పవర్ఫుల్ పాత్రలు చేస్తూ వచ్చిన ఆయన, ఈ మధ్య కాలంలో ఆ స్థాయి విలనిజాన్ని ఆవిష్కరించే పాత్రలు చేయలేదనే చెప్పాలి. చిన్న సినిమాలు .. సాఫ్ట్ రోల్స్ చేయడం ఒక కారణమైతే, ఇతర భాషల్లో తాను ప్రధానమైన పాత్రగా సినిమాలు చేయడం అందుకు కారణంగా చెప్పుకోవాలి. నటుడిగా అన్ని రకాల పాత్రలు చేయాలనేది సముద్రఖని అభిప్రాయమే అయినప్పటికీ, ఆయనను పవర్ఫుల్ విలన్ రోల్స్ లోనే ఇక్కడి ప్రేక్షకులను చూడాలనుకుంటున్నారు.

# జూనియర్ ఎన్టీఆర్, త్రివిక్రమ్ శ్రీనివాస్ సినిమాపై కీలక అప్డేట్ ఇచ్చిన నాగవంశీ

ఎన్టీఆర్, త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్లో ఓ పౌరాణిక చిత్రం రానున్న సంగతి తెలిసిందే. సితార ఎంటర్టైన్ మెంట్స్ బ్యానర్ లో నాగవంశీ ఈ సినిమాను భారీ రేంజ్ లో నిర్మించబోతున్నారు. ఈ సినిమాకు సంబంధించి నాగవంశీ కీలక అప్డేట్ ఇచ్చారు. సీనియర్ ఎన్టీఆర్ ను రాముడిగా, కృష్ణుడిగా చూసిన తనకు జూనియర్ ఎన్టీఆర్ ను దేవుడుగా చూపిస్తున్నాననే ఆనందం ఉందని నాగవంశీ తెలిపారు. ప్రస్తుతం ఈ సినిమా ప్రీప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయని వెల్లడించారు. వెంకటేశ్, త్రివిక్రమ్ సినిమా ఆగస్ట్ నుంచి ప్రారంభమవుతుందని... వచ్చే ఏడాది మధ్యలో తారక్ తో సినిమాను ప్రారంభిస్తామని తెలిపారు. విజయ్ దేవరకొండ ఏం మాట్లాడినా తప్పుగా అర్థం చేసుకుంటున్నారని నాగవంశీ అన్నారు. ఆయనను ప్రేక్షకులు ఎందుకు టార్గెట్ చేస్తున్నారో అర్థం కావడం లేదని చెప్పారు. మరోవైపు జూనియర్ ఎన్టీఆర్, హృతిక్ రోషన్ సినిమా 'వార్ 2' ఆగస్ట్ 14న ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ఈ సినిమా గురించి నాగవంశీ మాట్లాడుతూ... ఈ చిత్రంలో తారక్ పరిచయ సన్నివేశం సినిమాకే హైలైట్ గా ఉంటుందని చెప్పారు. తారక్, హృతిక్ ల మధ్య ఫైటింగ్ సీన్ అద్భుతంగా ఉంటుందని... ఆ ఒక్క సీన్ చూసే తాను ఈ సినిమాను తెలుగులో రిలీజ్ చేయాలని నిర్ణయించుకున్నానని తెలిపారు. ఈ చిత్రంలో ఎన్టీఆర్ కేవలం కొన్ని నిమిషాలు మాత్రమే కనిపిస్తారనేది వదంతులు మాత్రమేనని... ఇద్దరికీ సమానమైన నిడివి ఉందని చెప్పారు.

